Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 30 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 29: తెలంగాణలో తొలిసారి మిస్ వరల్డ్ పోటీలు జరగబోతున్నాయి. మే 10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన విషయాలు, ఏర్పాట్లపై సిఎం ఆరా తీశారు. ఈ పోటీల గురించి సీఎంకు అధికారులు వివరించారు. అనంతరం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలకు వస్తున్న వారికి అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. విమానాశ్రయం, హెూటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని.. అలాగే, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లోనూ భారీగా బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సిఎం రేవంత్ చెప్పారు.



## రేవంత్‌ను లైట్ తీసుకున్న కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, (వాయిస్ టుడే):** సంబరం అంబరాన్ని అంటింది.. ఉత్సాహం తారస్థాయికి చేరింది.. మొత్తంగా గులాబీ పార్టీ.25 ఏళ్ల వేడుక ఎల్కతుర్తిలో అంగరంగ వైభవంగా సాగింది.. ఒకరకంగా అనధికారిక దర్పంగా ఈ కార్యక్రమం సాగింది. ఇంతటి వేడుకలో పార్టీ నాయకులకు మాట్లాడే అవకాశం రాలేదు. కేవలం ఒకే ఒక్క వ్యక్తికి మాత్రమే ప్రసంగించే అవకాశం లభించింది.సిల్వర్ జూబ్లీ వేడుకలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ అధ్యక్షుడి హెూదాలో మాట్లాడారు. దాదాపు గంట వరకు కేసీఆర్ ప్రసంగం సాగింది. తెలంగాణ రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాల కాలంలో ఏం చేశామో ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆరోపించారు. తాము స్కీములు పెట్టి ప్రజలను బాగు చేస్తే.. కాంగ్రెస్ నాయకులు స్కామ్ లతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండపడ్డారు. గంటసేపు సాగిన మాజీ ముఖ్యమంత్రి ప్రసంగంలో కొత్తదనం కనిపించలేదు. పైగా ఆయన విమర్శలకు.. ఆరోపణలకు.. 10 సంవత్సరాల తన పరిపాలన వరకే పరిమితమయ్యారు. అంతేకాదు తెలంగాణకు మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ శత్రువు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కాకుండా నాడు, నేడు కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని వివరించారు. మొత్తంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇన్ని రోజుల పాటు మౌనంగా ఉండి.. ఇప్పుడు బయటికి రావడం.. సభను భారీగా నిర్వహించడంతో.. కీలక వ్యాఖ్యలు చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ దానికి తగ్గట్టుగా ఆయన మాట్లాడకపోవడం ఒకరకంగా భారత రాష్ట్ర సమితి శ్రేణులను నిరాశకు గురి చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గంటసేపు సాగిన కెసిఆర్ ప్రసంగంలో ఎక్కడా కూడా రేవంత్ పేరు వినిపించలేదు. కనీసం రేవంత్ పేరును ప్రస్తావించడానికి కూడా కేసీఆర్ ఇష్టపడలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించిన అధినేత కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించలేదు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు బోల్తా పడ్డారని..ప్రభుత్వంలో ఉన్న నాయకులు..నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్, కేసీఆర్ మీద నిందలు వేస్తున్న కాంగ్రెస్ పాలకులు మంచిగా ఉన్న తెలంగాణను ఆగమాగం చేశారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ శాసనసభకు ఎందుకు రారని ప్రశ్నించేవారికి చెబుతున్నానంటూ.. అసెంబ్లీలో తమ పార్టీ నాయకులు ప్రశ్నిస్తేనే ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పే దిక్కులేదని అలాంటప్పుడు వాళ్లకు నేనెందుకంటూ సీఎం రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కౌంటర్ ఇచ్చారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు అంశాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ఎత్తలేదు. కనీసం ముఖ్యమంత్రి అనిగాని, సీఎం అనిగాని ప్రస్థావించలేదు. ఒకటి రెండు సందర్భాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరును ప్రస్తావించకుండానే ఆర్థిక మంత్రి అని మాట్లాడారు. కేసీఆర్ సుదీర్ఘ ప్రసంగంలో ఒక్కసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరును పలకకపోవడంపై తెలంగాణ రాజకీయవర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో భారత రాష్ట్ర సమితి.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత భారత రాష్ట్ర సమితిపై ఉంది. ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఈ సమయంలో – మిగతా 2వ పేజీలో

## రేవంత్, కేసీఆర్... ఒకటే మాట...

### ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29, (వాయిస్ టుడే):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పదేళ్లుగా వీరిమధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది. అయితే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు అంటారు. పార్టీ సిద్దాంతం పరంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తారు. కానీ, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో రేవంత్‌రెడ్డికి కేటీఆర్ మద్దతు తెలిపారు. ఇప్పుడు మావోయిస్టుల విషయంలో కేసీఆర్ మద్దతు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో అసాధారణ పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ ప్రత్యర్థులైన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మావోయిస్టు సమస్యపై ఒకే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఇద్దరూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్ర బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని తీవ్రతరం చేశాయి. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 30 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. అయితే, ఈ ఆపరేషన్ అమాయక గిరిజనులు, సామాన్య ప్రజలపై ప్రభావం చూపుతోందని రేవంత్, కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని తక్షణం నిలిపివేయాలని ఇద్దరూ డిమాండ్ చేశారు.మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నారని, కేంద్రం కూంబింగ్ ఆపరేషన్లు, కాల్పులను ఆపి చర్చలకు ముందుకు రావాలని కేసీఆర్ వరంగల్‌లోని – మిగతా 2వ పేజీలో



## వెనక్కి తగ్గని స్మితా

**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణలోఐఏఎస్ అధికారిణి స్మిత సభర్వాల్ బదిలీ వివాదం సద్దుమణగడం లేదు. మొదట్లో ఆమెకు ప్రాధాన్య లేని పోస్టు కట్టబెట్టడం... ఆ తర్వాత టూరిజం కార్యదర్శిని చేయడం.. మళ్లీ వెనక్కు పంపడం ఇదంతా వరుసగా జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం రాత్రి జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో స్మితా సభర్వాల్‌ను కూడా బదిలీ చేశారు. ఐఏఎస్ బదిలీలు సాధారణంగా జరిగేవే కానీ స్మిత ట్రాన్స్‌ఫర్ మాత్రం నార్మల్‌గా జరగలేదు. ఆమెను నాలుగు నెలల్లోనే టూరిజం, యూత్ అఫైర్స్ కార్యదర్శి పదవి నుంచి వెనక్కు పంపారు. దీనిపై ఆమె తాజాగా స్పందించారు. భగవద్గీత సందేశంతో సమాధానమిచ్చారు భగవద్గీతలోని ఈ ప్రముఖమైన శ్లోకం తెలుసు కదా... ఈ సంస్కృత శ్లోకానికి అర్థం ఏంటంటే.. కర్మలను ఆచరించుటయందే నీకు అధికారం కలదు కానీ వాటి ఫలితముల పైన లేదని.. ! ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా.. కర్మానుసారం నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు అని శ్రీకృష్ణుడు అర్జునడికి చెబుతాడు.. ఫలితం కోసం చూడకుండా మన పని, విధులను మనం నిర్వర్తించాలనే సందర్భంలో ఎక్కువుగా దీనిని ఉపయోగిస్తుంటాం. ఇప్పుడు ఐఏఎస్ స్మితా సభర్వాల్ కూడా తను కార్యాలయంలో ఫోటోలను జతచేస్తూ.. ఈ వాక్యాన్ని రాశారు. ఓ ఐఏఎస్ ట్రాన్స్‌ఫర్ జరగడం సాధారణ అధికారిక ప్రక్రియలో భాగం అనుకోవచ్చు. అలా సాధారణంగా జరిగితే ఇప్పుడు దీని గురించి మాట్లాడుకోవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన 16నెలల కాలంలో స్మిత సభర్వాల్.. ప్రభుత్వానికి సంబంధించి చాలా జరిగాయి. ప్రభుత్వం మారిన తర్వాత ఆమెను ప్రాధాన్యత లేని పోస్టులోకి మార్చడం.. మళ్లీ లైమ్‌లైట్‌లోకి తీసుకురావడం.. ఆ వెంటనే వెనక్కు పంపడం.. ఇలా వరుసగా జరిగాయి. ఈ మధ్య కాలంలో స్మిత సభర్వాల్.. సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రభుత్వంపై పరోక్ష యుద్ధం చేశారు. ఫలితంగానే ఈ ట్రాన్స్‌ఫర్. పాలసీని తెచ్చా.. బాధ్యతను పెంచా అయితే బదిలీ విషయం సాధారణమే అని చెబుతూ.. ఈ నాలుగు నెలల్లో తానేం చేశానో వివరించారు స్మిత సభర్వాల్.. వేదికగా ఓ పోస్టును పెట్టిన ఆమె.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ టూరిజం పాలసీని అమల్లోకి తీసుకొచ్చాను అని చెప్పుకున్నారు. శాఖలో బాధ్యతారాహిత్యాన్ని తగ్గించి పారదర్శకతను తీసుకొచ్చామన్నారు.

1. టూరిజంలో ఉన్న నాలుగు నెలల్లో చాలా మార్పులు తీసుకొచ్చాను. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పర్యాటక పాలసీ 25-30 ని అమలు చేశాను. ఇప్పటి వరకూ సరిగ్గా దృష్టి సారించని టూరిజం సర్క్యూట్లలో పెట్టుబడులకు అనువైన పరిస్థితులు కల్పించాను
2. పర్యాటక శాఖలో పనితీరు మార్చేశాను. పారదర్శకత తీసుకొచ్చాను
3. గ్లోబల్ ఈవెంట్ ( మిస్ వరల్డ్) కు సంబంధించిన ప్రాథమిక పనులు పూర్తి చేశాను. ఇది భవిష్యత్‌లో చాలా ఈవెంట్లకు దోహదం చేస్తుంది.

### వెనక్కు తగ్గని స్మిత – వెనక్కి పంపిన ప్రభుత్వం

స్మితా సభర్వాల్ ప్రభుత్వానికి మధ్య గ్యాప్ మొదటి నుంచి ఉంది. కిందటి కేసీఆర్ ప్రభుత్వంలో CMOలో చాలా ముఖ్యమైన శాఖలను ఆమె పర్యవేక్షించారు. బీఆర్ఎస్ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ వంటి వాటని ఎగ్జిక్యూట్ చేశారు. అప్పటి ప్రభుత్వాధినేతలకు సన్నిహితం అనే పేరుండటంతో ఈ ప్రభుత్వం ఆమెను దూరంగా ఉంచింది. అంతగా ప్రాధాన్యం లేని తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అయిన ఆమెను పంపారు. ఆ తర్వాత ఏడాదికి – మిగతా 2వ పేజీలో

## పాకిస్తాన్ మీద ప్రేమ ఉంటే దేశం వదిలి వెళ్లిపోండి...



**విజయవాడ, ఏప్రిల్ 29:** కాశ్మీర్ లోని పహల్గాంలో ఐడీ కార్డులు తీసుకుని చెక్ చేసి, మతం అడిగి మరీ హిందువులను దారుణంగా కాల్చి చంపారని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. కానీ కొందరు సెక్యూలర్, లౌకిక అనే పేరుతో పాకిస్తాన్ మీద ప్రేమ చూపిస్తున్నారు భారత్‌లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. అలాంటి వారు పాకిస్తాన్‌కు వెళ్లిపోవాలంటూ మండిపడ్డారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళి అర్పిస్తూ జనసేన పార్టీ మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ.. మతం పేరిట హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ఉపేక్షించకూడదు అన్నారు.'నిరాయుధులైన వారిపై కాల్పులు జరపడం దారుణం. ఎంతో నమ్మకం ఉంటేగానీ కాశ్మీర్ కు ప్రజలు వెళ్లరు. అయితే ఆర్టికల్ 370 రద్దుతో పరిస్థితి మారిందని పర్యాటకులు వెళ్తున్నారు. కానీ తీవ్రవాదులు అలజడి సృష్టించారు. ప్రపంచమే గ్లోబల్ విలేజ్ అంటుంటారు. కాశ్మీర్ లో జరిగితే మనకెందుకు – 2వ పేజీలో

## కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి వల్లనే...

### హరిత విప్లవం, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, రైతు రుణమాఫీ,అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్.... ఉప ముఖ్యమంత్రి భట్టి

**కోజీకోడ్:** కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులు-కార్మికుల మహాసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చీఫ్ గెస్ట్ గా హాజరై ప్రసంగించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయమే ఒక జీవన విధానం. అలాంటి వ్యవసాయ రంగం నేడు అకాల వర్షాలు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్ ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, మారిన వాతావరణ ప్రభావం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని అన్నారు. భారతదేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ రంగ భాగస్వామ్యం క్రమంగా తగ్గుతుంది. 2016లో 17.5%కాగా.. ప్రస్తుతం అది 14%గా నమోదు అయ్యింది.. అయినప్పటికీ సగం జనాభా వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి వున్నారు.ఈ నేపథ్యంలో మనం చరిత్ర నుండి చాలా నేర్చుకోవాలి, స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేశాయి. స్వర్గీయ ఇందిరాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి వంటి నేతల సారథ్యంలో హరిత విప్లవాన్ని సాకారం చేశారు.అధిక ఉత్పత్తి ఇచ్చే విత్తనాలు, మెరుగైన నీటిపారుదల వ్యవస్థ, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ చర్యల మూలంగా ధాన్యం ఉత్పత్తి 55 మిలియన్ టన్నుల నుంచి 1978-79 నాటికి 131 మిలియన్ టన్నులకు పెరిగింది, ఈ



పరిణామం కేవలం వ్యవసాయ వృద్ధికే కాదు, గ్రామీణ ఉపాధిని, ఆర్థిక శక్తిని బలోపేతం చేసింది .రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కాంగ్రెస్ బాటలు వేసింది, 1965 లో లాల్ బహుదూర్ శాస్త్రి అగ్రికల్చర్ ప్రైసెస్ కమిషన్ (APC)ను స్థాపించారు. ఇందిరా, రాజీవ్ గాంధీల కాలంలో వ్యవసాయ ధరల కమిషన్ ను మరింత బలోపేతం చేశారు.రైతులు మన ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు.రైతులను స్వతంత్రులను చేసేందుకు రుణమాఫీ అవసరం అని..2008లో ప్రధాని మన్మోహన్ సింగ్ గారి నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 71,000 కోట్ల రుణాలను మాఫీ చేసింది, దీని ద్వారా దేశంలో 3.68 కోట్ల మంది రైతులకు అప్పుల భారం నుండి ఉపశమనం – మిగతా 2వ పేజీలో

## బీజేపీతో బీఆర్ఎస్ పోత్తా..

### మోడీని పల్లెత్తు మాట అనని గులాబీ బాస్

### సభ సక్సెస్సా.. ఫెయిలా..



**వరంగల్,, ఏప్రిల్ 29, (వాయిస్ టుడే):** వెనకటికి ఎవడో కొండంత రాగం తీసి అదేదో పాట పాడాడంట. బి ఆర్ ఎస్ వరంగల్ రజతోత్సవ సభ చూస్తే అలాగే అనిపించింది. టిఆర్ఎస్ పాతికేళ్ల పండగ పేరిట రేవంత్ సర్కార్ మీద యుద్ధం ప్రకటించే వేదిక గా కెసిఆర్ కుటుంబం చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. చివరికి సభకు వచ్చిన జనం. కెసిఆర్ స్పీచ్ చూశాక 200 కోట్లు బొందలో పోశారు కదరా అని మాట్లాడుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతని క్యాష్ చేసుకోవడానికి 200 కోట్లు ఖర్చుపెట్టి సిల్వర్ జూబ్లీ – 2వ పేజీలో



# డీజీపీ రేసులో 8 మంది

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్కు 8 మంది పేర్లను రాష్ట్ర ప్రభుత్వం పంపింది. రవి గుప్తా 1990 బ్యాచ్, సీవీ ఆనంద్ 1991 బ్యాచ్, డా. జితేందర్ 1992 బ్యాచ్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 1994 బ్యాచ్, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి 1994 బ్యాచ్, బి. శివధర్ రెడ్డి 1994 బ్యాచ్, డా. సౌమ్య మిశ్రా 1994 బ్యాచ్, శిఖా గోయల్ 1994 బ్యాచ్ పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం అర్హతల ఆధారంగా జాబితా నుంచి ముగ్గురి పేర్లను సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్న యూపీఎస్సీ ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతున్న డా..జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ. కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా ఈ ఏడాది డిసెంబర్ 19న పదవీ విరమణ.సీవీ ఆనంద్ 2028 జూన్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్, బి. శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28, డా. సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30, శిఖాగోయల్ 2029 మార్చి వరకు సర్వీస్.

# ఎంసీహెచ్చార్డీ వైస్ చైర్ పర్సన్‌గా శాంతికుమారి



**హైదరాబాద్:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి పదవి విరమణ పొందుతున్న శాంతికుమారిని హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఎంసీహె చ్చార్డీ,వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంసీహె చ్చార్డీ వైస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్ జనరల్ డీజీ, గా అదనపు బాధ్యతలను కూ డా ఆమెకు అప్పగించారు. శాంతికుమారి నేడు పదవీ విరమణ చేశాక ఈ బాధ్యతలను చేపడతారు. ఇప్పటివరకు ఎంసీహెచ్చా ర్డీ,డీజీగా ఉన్న శశాంక్ గోయల్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సీజీజీ, వైస్ చైర్మన్‌గా బదిలీ అయిన నేపథ్యంలో ఆ బాధ్యత లను శాంతికుమారికి అప్పగించారు.

# రేవంత్, కేసీఆర్... ఒకటే మాట...

(మొదటి పేజీ తరువాయి)

ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ తరఫున కేంద్రానికి లేఖ రాస్తామని ఆయన ప్రకటించారు. మరోవైపు, శాంతి చర్చల కమిటీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, కేంద్రాన్ని కాల్పుల విరమణకు ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను సామాజిక కోణంలో చూస్తామని, శాంతి-భద్రతల సమస్యగా కాదని రేవంత్ స్పష్టం చేశారు.నక్సలిజం సమస్యపై చర్చలకు అనుభవం ఉన్న మంత్రి జానారెడ్డి సలహాలు తీసుకుని, ఇతర మంత్రులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సునిశితంగా వ్యవహరిస్తూ, కేంద్రంతో సమన్వయం చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. కేసీఆర్ కూడా ఈ అంశాన్ని బలంగా లేవనెత్తి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.సాధారణంగా ఒకరి విధానాలను మరొకరు తీవ్రంగా విమర్శించుకునే రేవంత్, కేసీఆర్ మావోయిస్టు సమస్య విషయంలో ఒకే గొంతుతో మాట్లాడటం తెలంగాణ రాజకీయాల్లో అరుదైన సంఘటన. ఈ ఏకాభిప్రాయం రాష్ట్రంలో శాంతి ప్రక్రియను బలోపేతం చేస్తుందా లేదా రాజకీయ లబ్ధికి ఉపయోగపడుతుందా అనేది చర్చనీయాంశం. ఈ అంశంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాలిమావోయిస్టు సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే రేవంత్, కేసీఆర్ ఉద్దేశం తెలంగాణలో శాంతి ప్రక్రియకు కొత్త దిశను ఇవ్వవచ్చు. ఈ సమస్యకు హింసాత్మక పరిష్కారం కాకుండా, చర్చల ద్వారా మార్గం సుగమం చేయాలనే ఇద్దరి నేతల ఆలోచన రాష్ట్రంలో సామాజిక సమస్యల పరిష్కారానికి ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది. ఈ ఏకాభిప్రాయం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందో రాబోయే రోజులు తేల్చనున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి వల్లనే...

(మొదటి పేజీ తరువాయి)

కలిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆశీర్వాదంతోనే ఏర్పడింది. ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేశాం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 పెట్టుబడి మద్దతుగా అందిస్తున్నాం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్, 10,547 కోట్ల విలువైన పంటల సేకరణ వంటి చర్యలు... రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. సమాజాన్ని నడిపించేది.. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులే. తక్కువ వేతనాలు, రక్షణ లేని పరిస్థితులు వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. స్వాతంత్ర సమరయోధుల కాలం నుంచి కాంగ్రెస్ కార్మికుల హక్కుల కోసం పోరాడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16,19, 23, 24, 39, 41, 42, 43, 43 ఏ, 54 కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రేరణతోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రతి గ్రామస్తునికి 100 రోజుల ఉపాధి హామీని కల్పించింది. ప్రపంచంలోనే ఇది ప్రథమ నిబంధన, ఈ పథకం గ్రామీణుల వేతనాలు పెంచింది, వలసలను తగ్గించింది, వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించింది. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఉపాధిని, ఆదాయాన్ని స్థిరంగా అందిస్తున్నాం, అసంఘటిత రంగ కార్మికులకు డిజిటల్ నమోదు ద్వారా బీమా, పెన్షన్ వంటి పథకాలు అందిస్తున్నాం.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి 12,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాం. గిగ్ వర్కర్ల హక్కులను గుర్తించి, వారికి ఆరోగ్య బీమా, సామాజిక భద్రత కల్పించే విధానాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. ప్రతి రైతు అభివృద్ధి ప్రయాణంలో మనం భాగస్వామి కావాలి,ఏ కార్మికుడు ఒంటరిగా ఉండకూడదు, "కర్షకుడిని రక్షించండి-కార్మికుడిని కాపాడండి" అనే నినాదం ఈ సదస్సుకు ఒక కొత్త దిక్సూచి కావాలి. కేరళ భూమి సాధారణమైనది కాదు త్యాగాలు, పోరాటాలతో పునీతం అయ్యింది. పున్నప్ర వయలార్ వంటి ప్రజా ఉద్యమాలు వ్యవసాయ కూలీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు మరువలేనివని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు రైతు, కార్మికుల వెంట నడిచింది. గాంధీజీ స్వరాజ్య పిలుపు నుంచి కేరళ భూ సంస్కరణల వరకు ఇది స్పష్టం అయ్యింది. గౌరవం అనేది ఒకరు ఇచ్చేది కాదు.. అది అందరికీ లభించాల్సిన హక్కుని అన్నారు.




# అందాల పోటీలను సక్సెస్ చేయండి

**హైదరాబాద్, ఏప్రిల్ 29:** మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎయిర్‌పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మిస్ వరల్డ్ 2025 పోటీలు తెలంగాణ మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరుగుతాయి.పోటీల్లో పాల్గొనడానికి వచ్చేవారు.. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలి. మిస్ వరల్డ్-2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలి' అని సీఎం ఆదేశించారు.

### ముఖ్యమైన తేదీలు.. వివరాలు..

- **గ్రాండ్ ఫినాలే:** మే 31, 2025, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్.
- **మిస్ వరల్డ్ టాప్ మోడల్ ఫ్యాషన్ ఫైనల్:** మే 24, 2025, హైటెక్స్
- **నగలు, ముత్యాల ఫ్యాషన్ షో:** మే 25, 2025, హైటెక్స్
- **గాలా డిన్నర్:** మే 26, 2025, బ్రిటిష్ రెసిడెన్సీ/తాజ్ ఫలక్‌నుమా.
- **ప్రారంభ వేడుక:** మే 10, 2025, గచ్చిబౌలి, ఇండోర్ స్టేడియం.
- **మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్:** మే 17, 2025, గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం.
- **ఖండాంతర ఫైనల్స్:** మే 20-21, 2025, టి-హబ్.
- **మిస్ వరల్డ్ టాలెంట్ ఫైనల్:** మే 22, 2025, శిల్పకళా వేదిక.
- **హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్:** మే 23, 2025, ఐఎస్‌బీ.

### విస్తృత ఏర్పాట్లు..

ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటక శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించి, రాబోయే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని కళలు, సంస్కృతి, చారిత్రక ప్రదేశాలను వారికి పరిచయం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ముఖ్యంగా, ఈ పోటీల ద్వారా తెలంగాణ పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులు తెలంగాణ వైపు ఆకర్షితులవుతారని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

### ప్రత్యేక కార్యక్రమాలు..

ఈ పోటీలలో భాగంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్‌లో స్వాగత విందు వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. పోటీదారులు రామప్ప దేవాలయం, యాదగిరిగుట్ట దేవాలయం, పోచంపల్లి వంటి వివిధ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు. తెలంగాణ చేనేత, కళాకృతులను ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేయడానికి దాదాపు 3 వేల అంతర్జాతీయ మీడియా సంస్థలు వస్తాయని అంచనా.

# దేశం వదిలి వెళ్లిపోండి...

(మొదటి పేజీ తరువాయి)

అనుకోకూడదు. ఇది మన దేశంలోనే ఉంది. కాశ్మీర్ మనదే. తక్కువ స్థాయి ఆలోచనా విధానంతో కొందరు మీ రాష్ట్రం కాదు కదా అంటారు. దేశ సరిహద్దుల్లో ఏమైనా జరిగితే దాని ప్రకంపనలు అన్ని రాష్ట్రాలను తాకుతాయి. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి ఫ్యామిలీతో కలిసి కాశ్మీర్ చూద్దామని వెళ్తే తూటాలతో ఆయన శరీరం నిండిపోయింది. చనిపోయిన వారి కుటుంబాలను బాధ చూశాక ఉగ్రవాదులను చంపేయాలి అనిపిస్తోంది. 26 మంది ఉగ్రదాడిలో చనిపోగా, అందులో 25 మంది హిందువులు, ఒకరు ముస్లిం. వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూపించాలి. కొన్ని విషయాల్లో టార్గెట్ చేస్తున్నట్లు కనిపిస్తే దాని మీడియా కూడా చూపించాలి. కానీ ఇది దేశ ప్రజల మధ్య వివాదం కాదు. ఉగ్రవాదులపై కోపం. 1986 నుంచి 1989 వరకు అన్నయ్య సినిమాల షూటింగ్ కోసం ఎన్నోసార్లు కాశ్మీర్ వెళ్లాం. కాశ్మీర్ పండిట్ల వలసను ఆనాడు ఆపి ఉంటే వారు అక్కడే ఉండేవారు. లక్షలాది మంది కశ్మీరి పండిట్స్ ప్రాణభయంతో వలస వెళ్లారు. 1986లో తొలిసారి బాగుంది అనిపించింది. ఆతరువాత వచ్చినప్పుడు అక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడి దారుణాలను ఓ కశ్మీరి పండిట్ మాకు చెప్పాడు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకూడదని జనసేన భావిస్తోంది. కుటుంబాన్ని నడపాలంటే ఎన్నో ఇబ్బందులు. అలాంటివి ఇన్ని రాష్ట్రాలున్న పెద్ద దేశాన్ని నడపాలంటే నేతకు మద్దతు తెలపాలి. కళ్ల ముందే మధుసూదన్ లాంటి ఎంతో మందిని దారుణంగా చంపేశారు. భారత్ కు సహనం ఎక్కువ. కానీ ఏదైనా అతి చేసినా.. మితిమీరిన మంచితనం సరికాదు. దానివల్ల మనకే నష్టం జరుగుతోంది. పాకిస్తాన్ మూడుసార్లు యుద్ధంలో ఓడిపోయినా, మనమీద ఉగ్రదాడులు చేస్తూనే ఉంది. ఈ సమయంలో దీనిపై ఓ కఠిన నిర్ణయం తీసుకోవాలి. రేపు యుద్ధం వచ్చినా, రాకపోయినా మనం జాతీయత అనేలా ఆలోచించాలి. తప్పు జరిగితే దాన్ని ఎదిరించాలి. 26 మందిని మత ప్రాతిపదికన చంపినా.. మతాన్ని చూసి చంపలేదని సో కాల్డ్ సెక్యులర్ వాదులు వాదిస్తున్నారు. మీకు నిజంగానే పాకిస్తాన్ మీద అంత ప్రేమ ఉంటే ఆ దేశానికే వెళ్లిపోండి. కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్ పై జాలి చూపుతున్నారు. దేశంపై దాడి జరిగితే పాక్ కు మద్దతు తెలుపుతూ సెక్యులరిజం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆ ప్రాణాలకు తిరిగి తీసుకురాగలరా. టీవీలో కనిపిస్తామని అనుకోలేదు. కానీ మా బతుకులు ఇలా అయిపోయాయి. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకంతోనే కాశ్మీర్ కు వెళ్లాం. అలాంటిది ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది. మత ప్రాతిపదికన చంపితే సెక్యూలర్ అని వాదించే వారిని ఏమనాలి. తప్పు జరిగితే ఖండించాలి. వాటికి వ్యతిరేకంగా పోరాటం జరపాలని' సూచించారు.

### మధుసూదన్ కు 50 లక్షలు

పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ భారీ ఆర్థికసాయం ప్రకటించింది. పార్టీ క్రియాశీలక సభ్యుడు అయిన మధుసూదన్ కుటుంబానికి జనసేన తరఫున రూ. 50 లక్షలు ప్రకటించారు ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళుర్పించేందుకు జనసేన మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించింది.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.

# బీజేపీతో బీఆర్ఎస్ పొత్తా..

(మొదటి పేజీ తరువాయి)

సభ చేస్తే. వచ్చిన జనం లక్షన్నర దాటలేదు. జనం రాక పోతే పాయె. కెసిఆర్ సార్ స్పీచ్ ఇరగదీస్తాడేమో అను కుంటే పాడిందే పాట పాచిపల్ల దాసరి లాగా చెప్పిందే చెప్పి బోర్ కొట్టిచ్చాడు కేసీఆర్. రాబోయే రోజుల్లో బిజెపి తో మాకు సంబంధాలు ఉంటాయి అని చెప్పడానికి అనుకుంటా ఒక్కచోట తప్ప మోడీని పల్లెత్తు మాట అన లేదు. బిజెపిని ఎక్కడ విమర్శించలేదు. ఈ విషయంలో కేసీఆర్ ముందుచూపునీ కచ్చితంగా మెచ్చు కోవాలి. ఏతవాతా కెసిఆర్ స్పీచ్ మాత్రం అట్టర్ ఫ్లాప్. ఈ ఒక్క విషయంలో కాంగ్రెస్ వాళ్ళు సంతోషిం చవచ్చు. వరంగల్ రజతోత్సవ సభకి పాతిక లక్షలు జనం వస్తారని బి ఆర్ ఎస్ అంచనా వేసింది. కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకత మొత్తం సభలో కనిపించవచ్చని చాలా ఆశలు పెట్టుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలిపి ఈ సభ కోసం 200 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి ఉంటారని ఒక అంచనా. పార్టీ సొమ్ము కాకుండా ప్రతి జిల్లాస్థాయి లీడర్‌కి, ఎమ్మెల్యేకి టార్గెట్ పెట్టారు. దేశంలోనే అత్యధికంగా పార్టీ అకౌంట్లో 1450 కోట్లు ఉన్న బి ఆర్ఎస్ పార్టీ ఈ మీటింగ్ కోసం 30 కోట్లు అధికారికంగా చెల్లించింది. ఇది దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభ కానుందని ఊదరగొట్టారు బిఆర్ఎస్ నేతలు. రైతుల దగ్గర రిలీజ్ తీసుకున్న 1200 ఎక రాల్లో చదును చేయడం, బారికేడ్లు, రోడ్లు వేయడం, స్టేజి, గెస్ట్‌ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వీటి కోసమే 25 కోట్లు ఖర్చు చేశారు. హరీష్ రావు చివరికి సభలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా చేశాడు. కానీ ఎక్కడ హరీష్ రావు బొమ్మ కనపడకుండా వేదిక మీద చాలా జాగ్రత్త పడ్డారు కేసీఆర్ కేటీఆర్. పాపం హరీష్ కి ఇదొక విషాదం. మొత్తం మీద కెసిఆర్ భూకంపం పుట్టించడం మాట నుంచి, టిఆర్ఎస్ భ్రమలో ఉంది అనే విషయం మాత్రం ఈ సభ ద్వారా అందరికీ తెలిసింది.

# రేవంత్‌ను లైట్ తీసుకున్న కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఒకరిపై ఒకరు విమర్శ లు చేసుకోవడం పరిపాటి. ఎందుకంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న మనదేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. పరస్పరం విమర్శలు కొనసాగుతుంటాయి. అయితే విచిత్రంగా భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాల వేడుకలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు పలకకపోవడం వెనక పెద్ద కారణమే ఉందని భారత రాష్ట్ర సమితి నాయకులు అంటున్నారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గట్టిగా కౌంటర్ ఇస్తున్నాయి. తన పేరు కూడా పలకడానికి భయపడే పరిస్థితిని కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు రేవంత్ రెడ్డి కల్పించారని వ్యాఖ్యానిస్తున్నాయి. ఇంతవరకు అసెంబ్లీకి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే వచ్చారని.. అప్పుడు యుద్ధం చేస్తానని పెద్దపెద్ద ప్రకటనలు చేశారని.. యుద్ధం కాదు కదా కనీసం బయటికి కూడా రాలేని పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డి కల్పించారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీకి రెండు సందర్భాల్లో మాత్రమే వచ్చారు. శాసన సభ్యుల ప్రమాణ స్వీకార సమయంలో మాజీ ముఖ్యమంత్రి కాలు జారిపడి.. ఆస్పత్రి పాలయ్యారు. ఆ సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆ తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆరోగ్యం కుదురుకున్న తర్వాత శాసనసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఆ మధ్య బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒకసారి అసెంబ్లీకి వచ్చారు. ఇప్పుడు తన వ్యవసాయ క్షేత్రానికి మాత్రమే కెసిఆర్ పరిమితమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ.. భారత రాష్ట్ర సమితి ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. బహుశా ఆ పార్టీ చరిత్రలో ఇది అత్యంత దారుణమైన ఓటమి. ఇక దీని కవర్ చేయడానికి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను ప్రధాన అస్త్రంగా వాడుకుంటున్నది. అయితే సోషల్ మీడియా ప్రచారం వేరు.. వాస్తవ పరిస్థితి వేరని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు సోషల్ మీడియాలో బలంగా ఉన్నారని.. తమ ప్రజల్లో బలంగా ఉన్నామని.. ప్రజల్లో బలంగా ఉన్న వారే గెలుస్తారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు..

# వెనక్కి తగ్గని స్మితా

(మొదటి పేజీ తరువాయి)

ఆమెను కొంచం ప్రాధాన్యత ఉన్న టూరిజం శాఖకు తీసుకొచ్చారు. ఈలోగానే మిస్ వరల్డ్ గ్లోబల్ ఈవెంట్ కూడా వచ్చింది. దాని బాధ్యతలు చూస్తున్నారు.ఇలా జరుగుతుండగానే కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్న వాయిస్‌కు స్మిత మద్దతు ఇచ్చారు. కంచ గచ్చిబౌలిలో వన్య ప్రాణులకు హాని కలిగేలా ప్రభుత్వం చెట్లు కూల్చేస్తోందనే అర్థం వచ్చేలా AIతో రూపొందించిన ఫోటోను ఈటమె తన సోషల్ మీడియా హ్యాండిల్ లో రీపోస్ట్ చేశారు. ఇది ప్రభుత్వానికి ఆగ్రహం కలిగించింది. దానిపై ఆమెకు నోటీసులు ఇవ్వడం.. దానికి సమాధానమిస్తూ.. మళ్లీ సోషల్ మీడియాలో ప్రశ్నించడం జరిగాయి. ఐఏఎస్ అధికారిణి అయి ఉండి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే వాయిస్‌ను ఆమె ఎలా సమర్థిస్తారు అన్నది ప్రభుత్వ వాదన. కానీ తను మాత్రం ఎక్కడా వెనక్కు తగ్గలేదు. ఆ తర్వాత కూడా తన వాదనను బలపరిచే... పోస్టులను ఆమె చాలా షేర్ చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం ఆమెను మళ్లీ పాత పోస్టులోకే పంపించింది.

# రాహుల్ గాంధీ ప్రారంభించిన విశాకా ఇండస్ట్రీస్ ఆటమ్ సోలార్ రూఫ్ - ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్ ప్రారంభం





హైదరాబాద్, ఏప్రిల్ 29(వాయిస్ టుడే): పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా, రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరియు గ్రీన్ మొబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు అన్నారు. ఈ ప్రారంభ వేడుకలో ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ పరిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:

డా. వివేక్ చెన్నూర్, ఎమ్మెల్యే సరోజ గడ్డం, కారెస్పాండెంట్, డా. బి.ఆర్. అంబేడ్కర్ విద్యాసంస్థలు వంశీ గడ్డం, పెడపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు విశాకా ఇండస్ట్రీస్ డైరెక్టర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరులు భవిష్యత్తు తరాల కోసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారత్ ను గ్రీన్ ఎనర్జీ మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆటమ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. ఆటమ్ సోలార్ రూఫ్ ప్రత్యేకత ఏమిటంటే ౨ ఇది ఒకే సారి నాణ్యమైన రూఫింగ్ మెటీరియల్‌తో పాటు సౌరశక్తిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు వీటి ఆధారంగా స్వయం సమృద్ధి సాధించగలిగే పునరుత్పాదక విద్యుత్తును వినియోగదారులకు అందిస్తాయి, దీనివల్ల విద్యుత్తు పై ఆధారపడకుండా, స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చని తెలిపారు. విశాకా ఇండస్ట్రీస్ తన ఆటమ్ శ్రేణి ఉత్పత్తుల ద్వారా పర్యావరణానికి మిత్రమైన పరిష్కారాలను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉందన్నారు.



## బిజెపిని ఎదుర్కొన్న స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులదే

**బూత్ స్థాయి నుంచి యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయండి**

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే): పదేళ్ల బీఆర్ఎస్ పాలనను అంతమొందించడంలో యువజన కాంగ్రెస్ ఎంతో కీలకంగా పని చేసింది అని, కష్టపడిన నాయకులను గుర్తించి పార్టీ తప్పకుండా ప్రోత్సహిస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం మంగళవారం నాగోల్ డివిజన్ రాక్ హిల్స్ కాలనీలోని ఎస్వీఎల్ ఎరీనా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే యూత్ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో బలంగా పని చేయాలన్నారు దేశంలో బిజెపిని, ఆర్ఎస్ఎస్ ను ఎదుర్కొనేందుకు యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ శక్తి యువజన కాంగ్రెస్కే ఉంది అనేది నేను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ పటిష్టత ఉంటుందన్నారు. యువజన కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేసే వారిని గుర్తించి వారిని నాయకులుగా ప్రోత్సహించే బాధ్యత తమదని పేర్కొన్నారు. నాయకులుగా నాయకులను తయారు చేసే బాధ్యత తమదన్నారు. భవిష్యత్తు అంతా యువజన కాంగ్రెస్ నాయకులదే అని మరోసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యువజన కాంగ్రెస్ తమదైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,యూత్ కాంగ్రెస్ ఇంచార్జి కృష్ణ అల్లవాను , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగా కార్మికులకు తప్పని సరిగా బీఓసీ డబ్ల్యూ లేబర్ కార్డు ఉండేలా కార్మిక చట్టంలో మార్పు తేవాలి



కూకట్‌పల్లి, ఏప్రిల్ 29(వాయిస్ టుడే) తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాలు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని టిపిసిసి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు సప్పిడి భాస్కర్ తో కలసి టిపిసిసి లేబర్ సెల్ మరియు ఐఎన్టీసీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మికుల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కార్మిక చట్టంలో మార్పు తీసుకొచ్చి భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ యజమానులకు, డెవలపర్స్, కాంట్రాక్టర్స్, బిల్డర్స్, లకు సంబంధిత శాఖ ల ద్వారా ప్రత్యేక షరతులు విధించి అర్హులైన ప్రతిఒక్క గృహ నిర్మాణ కార్మికుడికి తప్పనిసరిగా బీఓసీ డబ్ల్యూ వెల్ఫేర్ కార్డు ఉంటేనే పని కొనిసాగించాలి అని లేకుంటే కార్మిక చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఉత్తర్వులు జారీ చేస్తే కార్మికులకు వారి కుటుంబానికి మీ ద్వారా ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతుందని కోరుతున్నాము అలాగే కార్మికులకు అవగాహన కోసం సోషల్ మీడియా, టివి, సినిమా హాల్స్ లో ప్రకటనలు, పత్రిక ప్రకటనలు కార్మిక శాఖ ద్వారా ప్రచారం చేసి అర్హులైన గృహ నిర్మాణ కార్మికులకు మరియు ఇతర రంగ కార్మికులకు భీమా పథకాలలో చేరడానికి తెలంగాణ రాష్ట్రం లో ప్రతి నియోజకవర్గం లో కార్మిక శాఖ ద్వారా ప్రత్యేక కౌంటర్లు పెట్టి కార్మికులకు లబ్ది చేయగలరని కోరుతున్నాము మరియు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కార్మిక చట్టం పరిధిలోకి వచ్చు అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడికి,సంఘటిత, అసంఘిటిత కార్మికులు, వీధి వ్యాపారులకు, తప్పనిసరిగా వారిని కార్మిక భీమా పథకం లో చేరే విధంగా మార్పులు చేసి కొత్త పథకాలు అమలు చేయాలని వారు అభ్యర్థించారు.



## గీతం విద్యార్థికి 1.4 కోట్ల వేతనం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సీఎస్ఈ విద్యార్థిని కారుమూరు ప్రియాంక రెడ్డి ప్రాంగణ నియామకాలలో ప్రతిష్టాత్మక అమెజాన్ కు, అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం ?1.4 కోట్లకు ఎంపికయ్యారు.

గీతంలో తన ప్రయాణాన్ని ప్రియాంక గుర్తుచేసుకుంటూ, 'నా కెరీర్ రూపొందించడంలో గీతం కీలక భూమిక పోషించింది. అక్కడున్న అత్యాధునిక ప్రయోగశాలలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, విజ్ఞాన కేంద్రంగా విరాజిల్లుతున్న నాలెడ్జి రిసోర్స్ సెంటర్ (గ్రంథాలయం) వంటివి నా జ్ఞాన సముపార్జనకు ఎంతో ఉపకరించాయి. నేర్చుకున్న దానిని ఆచరణలో పెట్టే వీలు కలిగింది. దానికితోడు అక్కడున్న వాతావరణం సంక్లిష్టమైన ప్రాజెక్టులపై పనిచేయడానికి, పెద్ద డేటా సెట్ లను సమర్థంగా ప్రాసెస్ చేయడానికి వీలు కల్పించాయి' అని చెప్పారు. సమగ్ర కోడింగ్ శిక్షణ, మాక్ ఇంటర్వ్యూ సాధనాలు కోడింగ్, ఇంటర్వ్యూకు సిద్ధం కావడానికి తనకు ఎంతో సహాయపడ్డాయని ప్రియాంక తెలిపారు. 'నేను ఈ స్థాయి ఎదగడానికి సహకరించిన నా అధ్యాపకులు, మరీ ముఖ్యంగా ప్రాజెక్టు మార్గదర్శికి నా ప్రత్యేక కృతజ్ఞతలు' అని ప్రియాంక చెప్పారు. తన స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి, తాను కోరుకున్న ఉద్యోగం సాధించడానికి తోడ్పడిన గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) సేవలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.

## పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద మృతుల కుటుంబాలకు సంతాపం




హైదరాబాద్ 29 ఏప్రిల్ (వాయిస్ టుడే ): జమ్మూ కాశ్మీర్ లోని పహల్ గామ్ లో ఏప్రిల్ 22న పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మృతుల కుటుంబాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మాట్లాడుతూ... పాకిస్తాన్ దేశ ద్రోహులను తక్షణమే మట్టి కురిపించాలని హెచ్చరించారు. ఇప్పటికైనా దేశ ప్రధాని ఉగ్రవాదులను హతం చేసి దేశాన్ని రక్షించాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశివిక దాడులను తీవ్రంగా ఖండించారు. వెంగళరావు నగర్ కార్పొరేటర్ దిదివ్య విజయ్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండేలా భారత ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల మతాలకు అతీతంగా దేశ ప్రజలు ఏకమై తీవ్రవాదాన్ని అంత మొందించేందుకు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో... జిహెచ్ఎంసి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 970 సెల్ ఫోన్లు స్వాధీనం

**బాధితులకు అప్పగించిన రైల్వే పోలీసులు...**

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): వివిధ రకాలుగా చోరీకి గురైన సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన రైల్వే పోలీసులు వాటిని సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్వే ఎస్పీకార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే ఎస్పీ చందనా దీప్తి వివరాలు వెల్లడించారు. రైళ్లలో ప్రయాణిస్తున్న సమయంలో వివిధ కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదు మేరకు వివిధ ప్రాంతాలనుంచి 970 సెల్ఫోన్లు రికవరీ చేశామని, వాటి విలువ సుమారు రూ97లక్షలు ఉంటుందని చెప్పారు. రికవరీ చేసిన 970 సెల్ ఫోన్లలో మంగళవారం రూ.13లక్షల విలువ చేసే 130 సెల్ ఫోన్లను సంబంధిత వ్యక్తులకు అందజేశామన్నారు. మిగతా ఫోన్లను ఫిర్యాదు దారులకు అందజేస్తామన్నారు. సెల్ఫోన్లు పోగొట్టున్న వారు సీఈఐఆర్ పోర్టల్లో మీ%-%సేవా కేంద్రాల ద్వారా ఫిర్యాదు చేసి సంబందిత ఫిర్యాదులను సమీపంలో పోలీసు స్టేషన్లలో అందజేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలోరైల్వే డీఎస్పీలు జావెద్,శ్రీనివాస్రావు, తిరుపతి ,రైల్వే పోలీసుస్టేషన్ సికింద్రాబాద్ ఇన్స్పెక్టర్ సాయిఈశ్వర్గౌడ్, పోలీసులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ తహసిల్దార్ ఆఫీసులో కలక్టర్ ఆకస్మిక తనిఖీ

**సమయానికి విధులకు రాని సిబ్బంది పై ఆగ్రహం**

సికింద్రాబాద్,ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులకు హాజరు కానీ,ఆలస్యంగా విధులకు వచ్చిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ తహసీల్దార్ పాండు నాయక్తో పాటు పది మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , సికింద్రాబాద్ ఆర్డీఓ తో కలిసి తహసీల్దార్ కార్యాలయం లోనికి వెళ్లి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఎవరెవరు కార్యాలయానికి వచ్చారని పరిశీలించి, హాజరు రిజిస్టర్ ప్రకారం ఒక్కొక్కరికి పేరు పేరున పిలిచి సమయానికి రాని సిబ్బందికి హాజరు రిజిస్టర్ లో ఆబ్సెంట్ వేసారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ అన్ని విభాగాలను పరిశీలించి కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా, కార్యాలయ నిర్వహణ, రికార్డులు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి సికింద్రాబాద్ మండలంలో ఎంతమంది ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను ఫిజికల్ వెరిఫికేషన్, స్కూటీని చేసి పంపించారని తాసిల్దారును అడుగగా 7327 మంది నిరుద్యోగ యువత ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటివరకు 2572 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ తెలపగా అన్ని దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకుని, దరఖాస్తులను ఫిజికల్ గా వెరిఫై చేసి త్వరగా స్క్రూటిని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ ఆర్డిఓ పి సాయిరాం, తాసిల్దార్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పహల్గాం అమరులకు నివాళులు

**కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

కూకట్ పల్లి, ఏప్రిల్ 29(వాయిస్ టుడే) ఆంధ్ర ప్రదేశ్ మంగళగిరి సి.కె . కన్వెన్షన్ హాల్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అమరులకు నివాళులు కార్యక్రమానికి ఏపి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ తరఫున రూ.50 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల మీద కనికరం మవసరం లేదు. నిర్దాక్షంగా చంపి వేయాలని, మన దేశానికి సహనం ఎక్కువైపోయింది అతి సహనం కూడ మంచిది కాదన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులను టార్గెట్ చేసి చంపారు కొంతమంది నాయకులు ఇది మాట్లాడడానికి ఇబ్బంది పడుతున్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోది పాకిస్తాన్ పై తీసుకుంటున్న నిర్ణయాలకి కుల, మతాల, పార్టీలకు అతీతంగా ఆసరాగా ఉండాలన్నారు. కొంతమంది నాయకులు టీవీ డిబేట్లో కూర్చొని పాకిస్తానీ ప్రేమిస్తున్నామన్నారు. మీరు అంతగా ప్రేమిస్తే పాకిస్తానికే వెళ్లిపోవాల్సిందే అని అన్నారు.

**భారతదేశంలో ఉండాలి అంటే వందేమాతరం పాడాల్సిందే.....**

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మరియు రాష్ట్ర నాయకులు పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు.




## ఆయుధాలు లేని అమాయక ప్రజల ప్రాణాలు తీయడం పిరికిపందల చర్య...

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): పహల్గామ్ జిల్లాలో అమాయక ప్రజలపైన తీవ్రవాదులు దాడి చేసి 28 ప్రాణాలను బలిగొన్న ఘటనను నిరసిస్తూ... తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయుల, పెన్షన్స్, కార్మికుల జేఏసీ ర్యాలీ నిర్వహించారు. పబ్లిక్ గార్డెన్ నుండి గన్పార్క్ వరకు ర్యాలీగా వచ్చిన జేఏసీ నాయకులు అమరవీరుల స్థూపం ముందు మృతులకు నివాళులు అర్పిస్తూ.. కోవొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆయుధాలు లేని అమాయక ప్రజల ప్రాణాలు తీయడమన్నది పిరికిపందల చర్య అని, ఈ హింసాకాండ చేసిన ముష్కరులను ఎట్టి పరిస్థితులలో వదలకూడదని వారిని కఠినంగా శిక్షించాలని జేఏసీ చైర్మన్ శ్రీకాంత్ డిమాండ్ చేసారు. భారతదేశం శాంతియుతంగా ఉన్న సెక్యూలర్ దేశమని,తమ సహనాన్ని చేతగాని తనముగా అనుకోకూడదని అన్నారు. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

## ఎనిమిదో రోజుకు చేరిన పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె...

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో ఎనిమిదో రోజుకు చేరింది. ఇందులో భాగంగా పార్ట్ టైం అధ్యాపకులు ఓయూ పరిపాలన భవనం గేటు ముందు ధర్నా నిర్వహించారు. పార్ట్ టైం అధ్యాపకులు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పబడుతున్న పాలనలో తరగతి గదిలో బోధించే యూనివర్సిటీ అధ్యాపకులు రోడ్లపైకి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లుగా వర్సిటీ యాజమాన్యం తమను శ్రమదోపిడికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 21లో సైతం తమకు కనీస వెయిటేజ్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అతి తక్కువ వేతనానికి పనిచేసి, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన పార్ట్ టైం అధ్యాపకులను రోడ్డు పాలు చేయాలని ఓయూ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలం ప్రభుత్వాలు అధ్యాపక భర్తీ చేయనందునే ఇర్రెగ్యులర్ అపాయింట్మెంట్స్ నెలకొన్నాయని, ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని వివరించారు. ఈ సమస్య పట్ల ప్రజా ఆందోళనలు మొదలయ్యే ముందే ప్రభుత్వం బాధ్యతగా మెదులుకోవాలని హితవుపలికారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. దానిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## 24 గంటల్లో హత్య కేసు చేదించిన దోమలగూడ పోలీసులు...
### నిందితుడి రిమాండ్...

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ని గుర్తుతెలియని వ్యక్తి తలపై రాయితో మోది హత్య చేసి పారిపోయిన గుర్తు తెలియని వ్యక్తి ని పోలీసులు 24 గంటల్లో అదుపులోకి తీసుకొని నిండుతుండిని రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు మంగళవారం సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి, ఎసిపి గురు రాఘవేంద్ర, సీఐ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. నిందితుడు చేపూరు నరేందర్ వయసు 40 సం. ఇం. నెం. 1-8-42, శ్రీదేవి టాకీస్ ఏరియా సూర్యాపేట, నల్గొండ జిల్లా నివాసి గా గుర్తించామన్నారు. మంచి సంపాదన జీవనోపాధికై 2011లో హైదరాబాద్కు వలస వచ్చాడని, అతను మద్యానికి బానిసై దోమలగూడ, చిక్కడపల్లి ప్రాంతాల చుట్టూ ఫుట్ పాత్ లపై నివసించేవాడని అవకాశం దొరికినప్పుడల్లా నేరలకు పాల్పడతాడని గతంలో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో ఒక ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడ్డాడని, 2024 సంవత్సరంలో చిక్కడపల్లి పోలీసులు అతను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపారనీ, నిందితుడు మార్చి 4, 2025 న చంచల్గూడా జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యాడన్నారు. తేదీ ఏప్రిల్ 28 న హిమాయత్ నగర్ జి ప్లాజా భవన్లో నీ సెక్యూరిటీ సూపర్వైజర్ ఎడం మురళీధర్ (ఫిర్యాదారుడు) ఇచ్చిన సమాచారం మేరకు సెక్యూరిటీ సిబ్బంది సంపత్ ముందు రోజు రాత్రి 11:30 గంటలకు నిందితుడు నరేందర్, అదే ప్రాంతంలో బిక్షాటన చేసే అజయ్ వయసు 30 సం. నుండి 45 సం. తో గొడవ పడటం చూసానని వెంటనే సెక్యూరిటీ సిబ్బంది పక్కనే ఉన్న పాన్ షాప్ నడుపుతున్న శంకర్ తో కలిసి వారి దగ్గరికి వెళ్లి హెచ్చరించి అక్కడ నుంచి పంపించారని, ఉదయం పూట అవును వస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి అజయ్ లిఫ్ట్ గుంతలో తలపై గాయాలతో పడి ఉండడం చూసి100 కి ఫోన్ చేశారని, అక్కడినుండి దోమలగూడ పోలీసులకు సమాచారం అందగానే సంఘటనస్థలికి చేరుకున్న, డిసిపి శిల్పవల్లి, సీఐ శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించి, కేసు నమోదు చేసుకొని విచారించిన అనంతరం నిందితున్ని 24 గంటల్లోగా మహాత్మా గాంధీ బస్టాండ్ లో పారిపోతున్న నిందితుని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కేసులో వేరేవారి ప్రమేయం ఉందన్న కోణంలో న దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి...

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్...




సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %డ% రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అధ్యక్షతన మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిజిఇజేయేసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, మాజీ ఎంఎల్సీ ఎ నర్సిరెడ్డి, వివిఎస్ రావు,ఎంఎన్ రెడ్డి, యు. అంజనేయులు, కృష్ణమూర్తి లు హాజరై మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్చి 2024 తదుపరి రిటైరైన వారికి సంవత్సర కాలం గడుస్తున్నా పెన్షనర్ బెనిఫిట్లు చెల్లించలేదన్నారు. ప్రభుత్వ చెల్లించాల్సిన బకాయిలే కాకుండా ప్రభుత్వం వద్ద ఉద్యోగులు తమ సర్వీసు కాలమంతా పొదుపు చేసి దాచుకున్న పిఎఫ్, ఎల్ఐ డబ్బులు కూడా చెల్లించక పోవడంతో పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. పెన్షనర్లకు రావలసిన 5డిఆర్లు మంజూరు చేయాలనీ వేతన సవరణ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని అమలు చేసే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. పెన్షనర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆరోగ్య సమస్య అంటూ ప్రభుత్వ హెల్త్ స్కీంకు సంబంధించిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పని చేయడం లేదని ఈహెచ్ఎస్ స్కీంను అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చుల రేట్లు ప్రస్తుత రేట్లకు అనుగుణంగా సవరించాలనీ, వెంటనే వారికి చెల్లించాల్సిన బెనిఫిట్లన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఉద్యోగుల, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమం కోసం పని చేయడం లేదని, కేవలం కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తుందని ఈ విధానం మార్చు కోకపోతే గత ప్రభుత్వాన్ని గద్దె దింపినట్లే ఈ ప్రభుత్వాన్ని దింపేసే పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. ప్రభుత్వాన్ని విశ్వాసంతో ఓటు వేసి గెలిపించుకున్న 13 లక్షల మంది ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే వారు మనసు మార్చుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తెలంగాణ మొదటి వేతన సవరణ కమిషన్ సూచనలు 20 సంవత్సరాల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించే ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలనీ, రు 398 ల వేతనం పై పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీసుకు ఆం. ప్ర. ప్రభుత్వం మాదిరిగా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనిఫిట్స్ కు అనుమతించాలని కోరారు. రాష్ట్రంలో 27 డిపార్ట్ మెంట్ల సమస్యల పరిష్కారానికి, డిపార్ట్ మెంట్ వారిగా డిమాండ్లకు సమాధానం ఇవ్వమంటే ఇప్పటికి వరకు 9 డిపార్చట్ మెంట్లు మాత్రమే నోటు పంపించాయన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను చీల్చి నాయకులను తమ ఆధీనంలో పెట్టుకుని ఉద్యమాలు రాకుండా లోపాయకారి విధానాలు అవలంబించడం సరికాదని, సంఘాలన్నీ కలిసి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేని విధంగా కేంద్రం ఆదేశాలిస్తోందనీ, సిపియస్ ని రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు అనకుండా చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులు మానకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యచరణ చేపట్టబోతున్నామన్నారు. ఈ ధర్నాలో రాష్ట్ర నాయకులు ఎం నరహరి, డా ఎల్ అరుణ,కమల కుమారి, సీతారాం, ప్రభాకర్ నాయర్, మచ్చా రంగయ్య, కె నాగేశ్వర్ రావు, స్వరాజ్ కుమార్, బ్రహ్మయ్య, లక్ష్మి నారాయణ, జనార్ధన్, నర్సింగరావు, రామారావు, రమేశ్, రాధాకృష్ణ, క్రిష్ణ మోహన్, శ్యాంసుందర్, మీడియా ఇంచార్జి జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సంస్కృతిని పరిరక్షించాలి

### కూచిపుడి నాట్యం భారతీయ సంస్కృతికి చిహ్నం...

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి...

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): కూచిపూడి నాట్యం అంటే భారతీయ సంస్కృతికి చిహ్నమని, భారతీయ సంస్కృతిని పరిరక్షించాల్సిన బాధ్యత యువతపైనే ఉందని, కూచిపుడి నాట్యం అంటే భారతీయ సంస్కృతికి చిహ్నంగా ఉందని, యుతనకు భాతీయ నాట్యం నేర్పించాల్సిన భాద్యత మనపైనే ఉందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావ్య డియా జీవన్ లాల్ అన్నారు. పద్మారావు గనర్‌లో పస్ట్ క్రై డాట్ కామ్ పాఠశాలలో కూచిపూడి నాట్యం కోసం సంకల్పం ఆర్ట్ అకాడమిని మంగళవారం లావ్యడియా జీవన్ లాల్ తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ట్ అకాడమీ ఛైర్మన్ కొత్త కల్పన ను అభినందించారు. చైర్మన్ కొత్త కల్పన మాట్లాడుతూ.. పేదలకు, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన నాట్యం అధించాలనే ఉద్దేశంతోనే ఈ నాట్య అకాడమీ ప్రారంభించినట్లు ప్రకటించారు. వారికి నామమత్రపు రుసుముతోనే నాట్యం అందించనున్నాట్లు ప్రకటించారు. ప్రపంచ నాట్య దినోత్సవం రోజునే ఈ నాట్య అకడమీ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి , మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, సామాజిక కార్యకర్తలు లక్ష్మణ్, గోపు రమణ, చిలకల్‌గూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, కూచిపూడి నాట్య గురువు శీరిష పోలవరపు, డా. సుప్రీయా తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సేవా సమితి వారి వితరణ





వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 29 : సమాజంలో దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సనాతన హిందూ సేవా సమితి సభ్యులు. మంగళవారం నాడు చిన్న వయసు లోనే భర్త మృతి చెందడం తో పిల్లల పోషణ మరియు చదువులు భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కాజిపేట బాపూజీ నగర్ కు చెందిన కొల్లూరి అరుణకు సనాతన హిందూ సేవా సమితి ద్వారా రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు సరుకులను సభ్యుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మన సనాతన హిందూ సేవా సమితి గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు,సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు,వైట్ల నాగరాజు,దీకొండ అమర్నాథ్ పాల్గొన్నారు.

# తొర్రూరు గోశాలలో అవీనీతి పరులపై కేసు నమోదు

### ఫలించిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ పోరాటం

తొర్రూరు, ఏప్రిల్ 29 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలో పదహారేళ్ళ క్రితం గోవుల సంరక్షణ,పోషణ నిమిత్తం శ్రీ గోపాల గోవర్ధన గోసంరక్షణ శాల ఏర్పాటు చేశామని,గత పన్నెండు సంవత్సరాల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్,రశీదులు,డబ్బులు, మూలధనాన్ని గోశాల మాజీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, మరొక మాజీ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి,మాజీ ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య,మాజీ కోశాధికారి మచ్చ సురేష్ మరియు వారి అనుచరులు అవినీతికి పాల్పడి సుమారు యాభై లక్షల కు పైగా స్వాహా చేశారని దీనిపై గత మూడున్నర ఏళ్ళగా పోరాటం చేశామని,ఆ పోరాటం ఫలించి వారిపై తొర్రూరు పోలీసు స్టేషన్ లో 318(4),127(2),292, ఆర్/డబ్ల్యు3(5) బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదయ్యిందని గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక గెస్ట్ హౌస్ లో జరిగిన



మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు గోశాల లో గోవుల వ్యధ చూడలేక ఎన్నోసార్లు కార్యవర్గం ధృష్టికి తీసుకెళితే తనపై భౌతిక ధాడులకు దిగారని, నానారకాల బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురిచేశారని, పన్నెండు సంవత్సరాల క్రితం అప్పగించిన డెబ్బై ఐదు ఆవుల సంతతిని ఎప్పటికప్పుడు అమ్ముకొని, పోలీసు వారు స్వాదీన పరుచుకుని గోశాలకు అప్పగించిన 517ఆవులను కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని,ఈ విషయాన్ని పలుమార్లు అధికారులను సంప్రదించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అని,ఇంకా విస్తు పోయే నిజం ఏంటంటే తొర్రూరు లోని కంఠాయపాలెం రోడ్డు నందు నకిలీ గోశాలను పై గోశాల సభ్యుడొకరు రిజిస్టర్ చేసి దాని పేరు మీద డబ్బులు వసూలు చేసుకొని ఈ గోశాలకు పోలీసు వారు అప్పగించిన 40 ఎద్దులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు అని తెలిపారు.ఇప్పటికైనా ఎవరైనా గోశాలలను పెట్టి హింధువులను మోసగిస్తూ,గోవులను హింసించే వారిని తప్పనిసరిగా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ధరణిలో ఎదురైన భూ సమస్యలను అధిగమించేలా భూభారతి చట్టం

## - ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):–భూ భారతి చట్టం ద్వారా తీరనున్న భూ సమస్యలు..భూ సమస్యలు పై గ్రామాలలో పర్యటించనున్న రెవెన్యూ యంత్రాంగం..ధరణి ద్వారా రైతులు నష్టపోయారని, నమ్ముకున్న భూమికి కనీసం రక్షణ కూడా లేకుండా పోయిందని ఆవేదన పొందుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం ప్రవేశపెట్టి అన్యాయం జరిగిన అన్నదాతలకు తగిన న్యాయం చేకూర్చాలని, సత్వర పరిష్కారం చూపాలని భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు చేపట్టగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి పాల్గొన్నారు.భూభారతి అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..గత ప్రభుత్వం రైతులకు ధరణి ద్వారా ఇబ్బందులు పద్దారని, కోర్టుల చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోయారని, సమస్యలు తీరని విధంగా ధరణి ఉండేదని, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల మీద ఉన్న ప్రత్యేక అభిమానంతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని మేధావులతో కలిసి ఆలోచించి సుదీర్ఘకాలంలో రైతుకు మేలు చేసే విధంగా భూభారతి( ఆర్ ఓ ఆర్ చట్టం) రూపొందించారన్నారు. సమస్యలకు పరిష్కారానికి భూభారతి చట్టం రైతుల ఇంటికి ఒక చుట్టం అయిందన్నారు. భూభారతి చట్టం ప్రతి ఒక రైతు అవగాహన కలిగి ఉండాలని, భూ సమస్యలను శాశ్వతంగా చట్టం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతుల పాలిట వరం అని అన్నారు. ధరణితో అనేక అవస్థలు పడ్డ రైతుకు భూ భారతి ( ఆర్ ఓ ఆర్ చట్టం) ద్వారా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రైతుల తమ భూమి పై యజమాన్యపు హక్కు కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గా" రేవంత్ రెడ్డి రైతుల హక్కుల కొరకు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారని , భూ సమస్యలు పరిష్కరించడమే కాకుండా భూమి ఉన్న ప్రతి రైతుకు భూదార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... భూభారతి చట్టంతో పేద రైతుల యొక్క భూ సమస్యలు తీరుతాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సామాన్యుడికి మేలు జరిగే విధంగా భూభారతి తో కొత్త చట్టం తీసుకొచ్చిందన్నారు. భూ సమస్యల పరిష్కారం రెండు అంచెల వ్యవధిలో భూ యజమానులకు సానుకూలంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తొలుత తహసిల్దార్ దరఖాస్తు స్వీకరించి ఆర్డీఓ స్థాయిలో పరిష్కరిస్తారన్నారు అప్పటికీ పరిష్కారం కాని నేపథ్యంలో కలెక్టర్ ద్వారా న్యాయం జరుగుతుందని న్యాయం జరగని పక్షంలో అపీల్ వ్యవస్థను కీలకంగా వినియోగించుకోవచ్చని అన్నారు. గతంలో పోల్చుకుంటే భూ రికార్డుల తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వం తదితర మార్గాల ద్వారా సులభతరంగా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయి అన్నారు. సాదాబైనామా ల క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడానికి భూభారత చట్టంలో సరైన మార్గదర్శకాలు ఉన్నాయన్నారు .భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది కి రానున్న రోజుల్లో మీ గ్రామాలలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు .పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో దేశ్య నాయక్ , సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానికి.. కనువిప్పు కావాలి

## లైట్స్ ఆఫ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ఖమ్మం , ఏప్రిల్ 29 ( వాయిస్ టుడే) : విద్వేషంతో, అహంకార పూరిత ధోరణితో వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా నిరసనల పర్వాన్ని ఉధృతం చేస్తున్నామని, అందులో భాగంగానే జిల్లా ప్రజలు తమ తమ నివాసాలు, వాణిజ్య సముదాయాలలో ఈనెల 30 వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 9 గంటల 10 నిమిషాల వరకు (మొత్తం 10 నిమిషాలు ) విద్యుత్ లైట్లను స్వచ్ఛందంగా నిలిపి వేసుకుని నిరసనను తెలుపుతూ... కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. ముస్లిం మైనార్టీలు వినూత్న నిరసనను తెలపాలని, తక్షణమే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే%శీ%తవరకు తమ నిరసనలను విరమించే ప్రసక్తే లేదని యూనిట్ హెచ్చరించింది.. మంగళవారం ఖమ్మం నగరం లోని టీ ఎన్ జి ఓ ఫంక్షన్ హాలులో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా యూనిట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అఖిల పక్ష రాజకీయ, ప్రజాసంఘాల నేతలు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఖమ్మం జిల్లా జేఏసీ సభ్యులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మి, ఇల్యాస్, అజహరుద్దీన్, షేక్ అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సిపిఎం ఖమ్మం కార్యదర్శి వై విక్రమ్ , బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్)జిల్లా కార్యదర్శి గోగినెపల్లి వెంకటేశ్వర్లు, ఎంఎల్ పార్టీ కార్యదర్శి మధు, సేవాలాల్ సేన అధ్యక్షుడు కిషన్ నాయక్, మాల మహానాడు అధ్యక్షులు కొట్టే సుధాకర్, ముఫ్తీ జలాలుద్దీన్ ఖాస్మీ, ముహమ్మద్ సాదిక్, మొహమ్మద్ అసద్, జైనుల్ అబిదీన్,లు మాట్లాడారు.

వక్ఫ్ సవరణ–2025 చట్టం రద్దు కోసం అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ఏకమై ఐక్య న్యాయ పోరాటాలతో తమ హక్కులు సాదించుకుంటామని కేంద్రాన్ని వారు హెచ్చరించారు. వక్ఫ్ అంటే ఇస్లామీయ పరిభాషలో ధార్మిక అవసరాల కోసం, లేదా ప్రజా సంక్షేమం కోసం అల్లాహ్ మార్గంలో దానం చేసిన ఆస్తి. అని కమిటీ తెలిపింది. ఒక వ్యక్తి తన వ్యక్తిగత ఆస్తిని దైవ మార్గంలో శాశ్వతంగా దానం చేయడం. ఆ ఆస్తిని అమ్మడం గాని స్వప్రయోజనాలకు వాడుకోవడానికి గాని ఏ మాత్రం ఆస్కారం ఉండదని అన్నారు... వక్ఫ్ భూములను సాధారణంగా మసీదుల నిర్మాణం, స్మశాన వాటికలు, మదర్సాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల నిర్మాణం తదితర ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే వాడుకునే అవకాశం ఉందని కూడా గుర్తు చేశారు.. వక్ఫ్ పరిరక్షణ ధార్మిక విధి. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుని కర్తవ్యం అని, ఈ కొత్త చట్టం రాజ్యాంగ అధికరణ 14,15,16,25,26, 300 ఏ కు విరుద్ధం అని,ఇది పూర్తి అప్రజాస్వామికమని కమిటీ పేర్కొంది. వక్ఫ్ తలుచుకుంటే ఎవరి ఆస్తినైన అక్రమించు కోగలదనే తప్పుడు ప్రచారం, సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజల్లో అపోహలు సృష్టించే కుట్రకు ప్రయత్నం జరుగుతుందని తాము భావిసున్నామని అన్నారు. ఈ కొత్త చట్టంను రద్దు చేసి వందల సంవత్సరాల మసీదులకు, మదర్సాలకు, ఆశుర్ ఖాన, స్మశాన వాటికలకు, ఈద్గా, దర్గాలకు పత్రాలు సమర్పించాలని చెబుతుందని, ఇది సాధ్యపడే విషయమేనా? అని, ఇది రాజ్యాంగం కల్పించిన 26 వ నిబంధనకు విరుద్దం కాదా ? అని వారు ప్రశ్నించారు.. ముస్లిం మైనారిటీలను విభజించే ఆలోచన దిశగా వ్యవరిహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి చెక్ పెట్టేందుకు నిరసన కార్యక్రమాలలో భాగంగా విద్యుత్ లైట్లను ఆపి వేసే నిరసన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వారు వెల్లడించారు. వక్ఫ్ సవరణ చట్టంలో లోపాలు..ఉన్నాయని గత దశాబ్దాలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులకు సంబంధించి వాటి ఆధారాలను చూపించి నమోదు చేయుటకు సవరణ చేయబడినదని, దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు.. ప్రస్తుతం దాత అల్లాహ్ పేరిట దానము చేయదలచితే తను ఐదు సంవత్సరాల పాటు ముస్లింలుగా ధ్రువీకరణ పత్రము అందించిన తర్వాత దానము చేయుటకు అర్హుడు అనే నిబంధనను పూర్తిగా తాము వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు..

# భద్రకాళి చెరువు పూడికతీత పనులు వేగవంతం చేయాలి

**పూడికతీత మట్టి ప్రభుత్వ స్థలాలకు డంపింగ్**

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన రెండు జిల్లాల కలెక్టర్లు**

**వివిధ శాఖల అధికారులతో మంత్రుల సమీక్షి**



హనుమకొండ, వాయిస్ టుడే: నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని దంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని జల సౌదలో భద్రకాళి చెరువు పూడికతీత పనులపై రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జిడబ్ల్యూఎం సి కమిషనర్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి భద్రకాళి చెరువు పూడికతీత పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు.

అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగునీటి పారుదల శాఖభజ అధికారులకు అందజేయాలన్నారు.

ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాల్లో చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయాలన్నారు. జూన్ 15వ తేదీ నాటికి చెరువు పూడికతీత పనులు ఆఖరి గడువుగా ఉన్నందున, గడువులోగా పూడికతీతం మట్టి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతంగా సాగాలన్నారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గడువులోగా భద్రకాళి చెరువు మట్టి పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నా రు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్, రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, ఈ.ఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, కాజీపేట తహసిల్దార్ బావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చలో మధిర

**అత్యధిక సంఖ్యలో ముస్లింలు తరలిరండి**

**హఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ పిలుపు**



ఖమ్మం ఏప్రిల్ 29 : రాజ్యాంగ , ప్రజాస్వామ్య వ్యవస్థ కు వ్యతిరేకంగా రూపొందించబడ్డ వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు కోసం ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ , మధిర నియోజకవర్గం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో మధిర కార్యక్రమానికి ఖమ్మం నగరం నుండి అత్యధిక సంఖ్యలో ముస్లింలు తరలిరావాలని ఇమామో ఖతిబ్ మజ్జిదే జైనుల్ అబిదిన్ (మర్కజ్) హఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 30వ తేదీన బుధవారం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వక్ఫ్ సవరణ చట్టం 2025 వ్యతిరేకంగా జరగనున్న ఐక్య బహిరంగ సభ మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు , ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సెక్రటరీ మౌలానా ఉమ రైన్ మెహ ఫూజ్ రహమాని సాహెబ్ , సూఫీ శాంతి స్థాపన ( ఢిల్లీ) వ్యవస్థాపకులు మౌలానా డాక్టర్ హాఫీజుర్ రెహమాన్ సాహెబ్ , భారతీయ రచయిత ,సామాజిక కార్యకర్త , ప్రముఖ వక్త డాక్టర్ రామ్ పునియాని, రాంపూర్ ఎంపీ ( యూపీ ) మౌలానా మొహిబుల్లా సాహెబ్ నద్వి , ఆంధ్ర , తెలంగాణ జేయుహెచ్ ప్రధాన కార్యదర్శి మౌలానా ముఫ్తీ జుబేర్ సాహెబ్ , తహరిక్ ముస్లిం షబ్బాన్ తెలంగాణ అధ్యక్షులు ముస్తాక్ మలిక్ సాహెబ్ తదితర వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం 2025 గురించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ అంటే ఏమిటి ? ఇది ఎందుకు రాజ్యాంగ వ్యతిరేకం అనే దాని గురించి, మనకు అవగాహన పరుస్తారని తెలిపారు. ముస్లిం సోదరులు మాత్రమే కాకుండా ముస్లిమేతరులు కూడా ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని జవ్వాద్ పిలుపునిచ్చారు.

# మూతబడిన 2 బార్ల కేటాయింపు ఖరారు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం , ఏప్రిల్ –29 ( వాయిస్ టుడే ): లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

లాటరీ ద్వారా సీరియల్ నెంబర్ 13 కు సంబంధించి జుట్టుకొండ లక్ష్మీ నారాయణ, సీరియల్ నెంబర్ 135 కు సంబంధించి గుండవరం రాజేశ్వర రావు లను లైసెన్స్ దారులుగా ఎంపిక చేసినట్లు, వీరు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైలు భద్రతను కట్టుదిట్టం చేసిన రైల్వే పోలీస్ అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 29: వేసవి రద్దీ దృష్ట్యా, మంగళవారం న, ఆర్ పి ఎఫ్ ప్రయాణికులు రైళ్ల భద్రతను కట్టుదిట్టం చేసింది ఈ విషయంలో, ఇన్స్పెక్టర్/రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్/భద్రాచలం రోడ్డులోని టి ఎస్ ఆర్ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్/ఆర్ పి ఎఫ్/భద్రాచలం రోడ్డులోని మట్టే సాయి, ఆర్ పి ఎఫ్సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంతం రైళ్లలో మంటలు కలిగించే, మాదకద్రవ్యాల రవాణా కోసం తనిఖీలు నిర్వహించారు ట్రాక్‌లపై అతిక్రమించడం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు అనుమానాస్పద వ్యక్తులు మరియు లగేజీలను తనిఖీ చేశారు. ఇంకా, ఇన్స్పెక్టర్/ ఆర్ పి ఎఫ్/భద్రాచలం రోడ్డులోని ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి తహశీల్దార్‌కి ఆహ్వానం

ముదిగొండ మండలం ఏప్రిల్ 29 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో సయ్యద్ ఇషాద్ మరియు షేక్ సోంద్ మియా మెమోరియల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ని ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా నాయకులు మహ్మద్ అజ్గర్,గ్రామ నాయకులు రిజ్వాన్,బసవయ్య,ప్రశాంత్,సల్మాన్ గ్రామస్తులందరి తరపున ఆహ్వానించారు అలాగే ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, చింతకాని,ఖమ్మం రూరల్ మండలాల స్థాయి క్రీడాకారులు ఆసక్తి కలవారు ఎంట్రీ ఫీజు 800 కట్టి పాల్గొనవచ్చని న్యూ లక్ష్మీపురం గ్రామంలో మే 1వ తారీఖున గురువారం ఉదయం 10 గంటలకు టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ప్రథమ బహుమతి 20,000/- రూ (సయ్యద్ రిజ్వాన్- నహేద) ద్వితీయ బహుమతి 12,000/-(సయ్యద్ రిజ్వాన్ - నహేద) తృతీయ బహుమతి గడ్డం రాధ జ్ఞాపకార్థం గడ్డం శ్రీనివాస్ టెంట్ హౌస్ 10,000/- బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్ షీల్డ్స్ 2,000/- దాత గడ్డం మల్లిఖార్జున్ (సాయి కౌశల్ డిజిటల్స్) ఎంట్రీలు పంపడానికి చివరి తేదీ ఏప్రిల్ 30 వరకు మాత్రమే అని నిర్వాహకులు తెలిపారు.

# భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 29: భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భూ భారతి - 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి పాల్గొన్నారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద కూలంకషంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించుటకై నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు.

ఈ సభాముఖంగా రైతులైన కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ ల యొక్క సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించుటకు మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30 వరకు అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు.

జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు.

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి. కొండ సురేఖ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. ఈ చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులి మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసమని అన్నారు.రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలం యం ఆర్ ఓ బండి నాగేశ్వరరావు ఆర్ ఐ లు మండలాల్లోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

**టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి**



ఖమ్మం , ఏప్రిల్ 29 ( వాయిస్ టుడే ): రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పట్టేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రదేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకెళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లును సన్మానించిన సీనియర్ న్యాయవాదులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 29: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో న్యాయవ్యవస్థలో ఓ గౌరవనీయ సంఘటన చోటు చేసుకుంది. ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును, మంగళవారం నాడు సీనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో సేవలందిస్తున్న ప్రముఖులు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన మేజిస్ట్రేట్‌కు తమ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి.వి.కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు పాల్గొని మేజిస్ట్రేట్ రాజమల్లుకు శాలువాతో సన్మానం చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు న్యాయవ్యవస్థలో మెండు రాజమల్లు సమర్ధవంతమైన సేవలందిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.




## సీసిఎస్ పోలీసు అధికారులు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 29: ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు సిబ్బందిని ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందికి నగదు రివార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.




## "కొత్తగూడెం ఏరియాలో స్టక్చర్ కమిటీ సమావేశం"

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 29: మంగళవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ కే సమ్మయ్య పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, , ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ %డ% ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ లక్షణమూర్తి, ఐటి మేనేజర్ కే. శేష శ్రీ, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, సీనియర్ పిఓలు మజ్జి మురళి, పాల్గొన్నారు

# కొండరెడ్లగిరిజన జీవన స్థితిగతులను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలి

## రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 29: అడవిని నమ్ముకుని జీవించే కొండ రేడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా నెలకు ఒకసారి ఆ గ్రామాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి వారిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంగళవారం నాడు దమ్మపేట మండలం పూసుకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో నాలుగు కోట్ల 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టులను ఆయన ప్రారంభించారు. అనంతరం పూసుకుంట గ్రామములో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరేడ్ల గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు పడుతుండేవారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత జనవరి మాసంలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకొని కల్వర్టుల నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, నేడు ఆ కలవర్టులను ప్రారంభించి వర్షాకాలంలో ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసామని, అలాగే బీటీ రోడ్డు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. అడవిని నమ్ముకొని జీవించే కొండరెడ్ల గిరిజనులు అటవీ ఫలాలు అమ్ముకొని జీవనోపాధి పెంపొందించుకోవడం వారి హక్కు అని వారిని అటవీక శాఖ అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకూడదని అన్నారు. కొండరెడ్ల కుటుంబాల జీవనస్థితిగతులను అధ్యయనం చేసుకొని అధికారులు నిబద్ధతగా పనిచేయాలని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూసి వారు పిల్లాపాపలతో సుఖమైన జీవితం గడపాలని, పిల్లలందరూ విద్యావంతులు అయ్యేలాగా చూడాలని, గిరిజన రైతులకు పామాయిల్ తోటల పెంపకం హార్టికల్చర్ కు సంబంధించిన సలహాలు సూచనలు, వెదురు సాగు, రైతులు ఆదాయ వనరులు సమకూర్చుకునే సలహాలు ఇచ్చి వారు సంవత్సరానికి రెండు పంటలు పండించుకునేలా చూడాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందడుగులో ఉందని, మన జిల్లాలో కావలసిన వనరులు ఎన్నో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొండ కోనల్లో నివసించే ఆదిమ గిరిజనుల సంక్షేమాన్ని ముఖ్యంగా విద్యా వైద్యం మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నామని, పేద కుటుంబాలకు సన్న బియ్యం, గిరిజన నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, చిన్నారులకు పౌష్టికారమైన ఆహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇప్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందజేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఈ గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పడినందున ఈ గ్రామంలోని గిరిజనులు అత్యవసర చికిత్సల కోసం ఆసుపత్రికి వెళ్లడానికి రెండు అంబులెన్స్లను ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

కొండరెడ్ల గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకొని కుటుంబాలను పోషించుకోవడానికి గత సమావేశంలో దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సిస్టం తుమ్మల నారాయణమ్మ, యాట్ల కాంతారెడ్డి కుటుంబాలకు తేనెను సేకరించి అమ్ముకోవడానికి 45 వేల రూపాయల విలువగల తేనే తయారీ బాక్సులు ఐదుగురికి 9 బాక్సుల చొప్పున అందించి వారికి తేనె సేకరణ గురించి శిక్షణ బ్యాంబో క్రాఫ్ట్ తయారీ శిక్షణ ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న కొండరెడ్ల యువకులకు సంబంధిత పోలీస్ అధికారులు ఆర్టీవో తో మాట్లాడి వారికి డ్రైవింగ్ లైసెన్సులు అందేలా చూడాలని, భారతదేశంలో ఎక్కడా లభించని ఖనిజాలు కొత్తగూడెం జిల్లాలో దొరుకుతున్నాయని, గిరిజన యువతి యువకులు కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా మంచి ప్రావీణ్యం పొంది భూగర్భ జలాలలో ఉన్న ఖనిజాలను కనుగొనే విధంగా నైపుణ్యాన్ని పెంచుకొని వేరే దేశాలకు మన పేరు వ్యాప్తి చెందేలా చూడాలని అన్నారు. గిరిజన రైతులకు మేలు జరగాలంటే భూగర్భ జలాలు పెంపొందించుకుంటే మన భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే చొరవతో 250 కోట్ల వ్యయంతో మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణానికి సీఎం ఒప్పుకున్నందున 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందని ఆ భూమిని సేకరించి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల శంకుస్థాపన త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పూసుకుంట గ్రామంలోని గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు 12 మంది రైతులకు అందించామని, ఐటీడీఏ ద్వారా కరెంటు మోటార్లు పదిమందికి అందించి, పంటల రక్షణకు కంచె ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయిల్ ఫామ్ తోటలు పెరగగానే అంతర్ పంటలుగా కూరగాయల మొక్కలు, మునగ చెట్లు వేసుకునేలా సలహాలు సూచనలు అందించడం జరిగిందని, ఈ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, రాజీవ్ యువ వికాస పథకానికి 19 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారని, ఈ దరఖాస్తులు వ్యవసాయానికి సంబంధించి కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు కొరకు ఉన్నందున వారికి తప్పనిసరిగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళా సంఘాలకు తేనె పెంపకం శిక్షణ, వెదురుతో తయారు చేసే కళాఖండాల శిక్షణ అందిస్తామని, కొండరెడ్ల అభ్యున్నతికి ఐటీడీఏ తరఫున సహకారం అందించడానికి సంబంధిత అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారు అన్నారు. అనంతరం టెంట్ హౌస్, సౌండ్ సిస్టం సామాగ్రి, తేనె సేకరించే బాక్సులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, శిక్షణ కలెక్టర్ శర్మ, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధుసూదన్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ చంద్ర మౌళి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలరావు, ఎస్సీ ఎన్పీడీసీఎల్ రమేష్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో రామలక్ష్మి, మిషన్ భగీరథ ఈ ఈ నళిని, పి ఆర్ డి ఈ చంద్రమౌళి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి నరేష్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎస్ ఓ ఉదయ భాస్కర్, జేడీఎం హరికృష్ణ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన మహోత్సవం



హుజూర్నగర్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్నగర్ పట్టణంలోని 19 వ వార్డులో రాయిరాల సుందరం కుమార్తె ప్రధానం ఫంక్షన్ లో హుజుర్నగర్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షైక్ సైదా మరియు హుజుర్నగర్ గౌడ సొసైటీ అధ్యక్షుడు19 వార్డ్ కాంటెస్టర్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ పాలుగొని రాయిరాల హేమ కు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో రాయిరాల చౌరి రాయిరాల నారయ్య విజయ్ పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి హుండీ లెక్కింపు జరిగింది మొత్తం నగదు:?2,41,35,238 బి00(రెండు కోట్ల నలభై ఒక్కలక్షల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) మిశ్రమ బంగారం: 000బి143బి000 గ్రాముల ఒక్క వందల నలభై మూడు గ్రాములు మాత్రమే మిశ్రమ వెండి:004బి250బి000 నాలుగు కిలోలురెండు వందల 50 గ్రాములు మాత్రమే అధిక సంఖ్యలో భక్తులు స్టాఫ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది. సెక్యూరిటీ సిబ్బంది. హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.



## భూ భారతితో శాశ్వత పరిష్కారం

### సుర్దేపల్లిలో భూ భారతి సదస్సు: మంత్రి పొంగులేటి

పాలేరు,ఏప్రిల్ 29 (వాయిస్ టుడే) భూ భారతి చట్టంతో రైతులకు భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కానున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం సుర్దేపల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ.... మొన్న వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ..ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోందని ప్రసంగించారని ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు నీ కడుపు మంటా అంటూ మాజీ సీఎం కేసీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని చెప్పారు.ఆ నష్టాన్ని,కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాకనే ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు,రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్వర్ణ కుమారి, పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి .


### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట: జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో త్రాగునీటికి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో రోజురోజుకు తాగునీటి ఎద్దడి తీవ్రం అవుతుందన్నారు. ప్రధానంగా దళిత, గిరిజన వాడల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్న కాంటాలు వేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలానికి ఒక మిల్లు కేటాయించడం వల్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఐకెపి కేంద్రాలకు లారీలు రాకపోవడంతో కాంటాలు వేసిన ధాన్యం ఐకెపి కేంద్రాల్లోని ఉండటంతో రైతులుఇబ్బందులకుగురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, వీరబోయిన రవి, జె. నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వం లక్ష్యం మంత్రి పొంగులేటి

పాలేరు, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ) రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలో నాచేపల్లి గ్రామంలో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు 40 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుండి కిష్టారం హై లెవెల్ బ్రిడ్జి వరకు 35 లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూ, పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మన మధ్యలో ఉన్నాయని తెలిపారు.రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న యువతకు రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. వరదల వల్ల ఇబ్బందులు పడకుండా 40 లక్షల రూపాయలతో కొత్త కొత్తూరు నుండి వల్లభి వరకు సిసి రోడ్డు నిర్మించుకుంటున్నామని,రాబోయే 45 రోజుల గడువు లోగా ఈ పనిని పూర్తి చేసుకుంటామని వరదలకు దెబ్బతిన్న రోడ్డులో పూర్తి స్థాయిలో పనులు చేశామని, గ్రామాలలో అవసరమైన చోట్ల నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని, పెండింగ్ ఉన్న చిన్న రోడ్డు పనులు కూడా భవిష్యత్తులో పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఈఈ యుగంధర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం

మిర్యాలగూడ ఏప్రిల్ 29(వాయిస్ టుడే): మిర్యాలగూడ మండలం పచ్చారు గడ్డ గ్రామం నందు ఈరోజు సిపిఎం పార్టీ నాయకులు చిరు మల్ల బిక్షం ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల పక్షాన పోరాడే పార్టీ అని అనునిత్యం ప్రజా సమస్యలపై అనునిత్యం అలుపెరుగని పోరాటం చేస్తుందని వేసవికాలం ఎండ తీవ్రతలు గమనించి ఈరోజు పచ్చారు గడ్డ బస్టాండ్ సమీపము నందు చలివేంద్రం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి అనంతరం గ్రామ ప్రజలకు అనునిత్యం ఈ చలివేంద్రం కార్యక్రమం మీకు అందుబాటులో ఉంటదని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, చిరుమల్ల బిక్షం దొండ వారి గూడెం మాజీ సర్పంచ్, మాలి స్వామి, నల్లమెట్ల దుర్గయ్య, గార్లపాటి శ్యాంసుందర్ రెడ్డి, నరసింహ చారి, మూల సోమిరెడ్డి, మాలోతు మంగ్య, భూక్య భాషా, చిర్రా చంద్రయ్య, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## కమిటీలో వారే.. ఎంపిక ఖరారే!

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో లోపిస్తున్న పారదర్శకత

గద్వాల కలెక్టరేట్: జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు 'సై' అంటేనే జాబితాలో పేర్లు నమోదవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులతోనే ఎక్కువ శాతం కమిటీలు ఏర్పాటయ్యాయని, దీంతో రాజకీయంగా తమకు అనుకూలంగా ఉన్న వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో ఇందిరమ్మ ఇళ్లపై వచ్చిన ఆరోపణలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం, వార్డులు, గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి వాటికి లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను అప్పగించింది. కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో భారాస, భాజపా అంతగా పట్టించుకోలేదు. లబ్ధిదారుల ఎంపికలో కమిటీ సభ్యుల పాత్ర క్రియాశీలంగా ఉండటంతో ప్రస్తుతం ఆయా పార్టీలు ఏమీ చేయలేని స్థితికి చేరుకున్నాయి.గద్వాల పురపాలక సంఘంలో లబ్ధిదారుల ఎంపికపై భాజపా సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ఈ అంశం చర్చనీయాంశమవుతోంది.

పురపాలక సంఘంలో ఇలా: గద్వాల పురపాలక సంఘంలో వార్డుకు ఒకటి చొప్పున 37 కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీల్లో ఎక్కువ భాగం అధికార కాంగ్రెస్ పార్టీ సభ్యులు, నాయకులు ఆధ్వర్యంలోనే ఉన్నాయనే ఆరోపణలున్నాయి. గద్వాలలో ఇళ్ల నిర్మాణానికి 13,455 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలోంచి ఎల్ 1 కింద 2,858 మందిని గుర్తించారు. వీరి వివరాలను సేకరించిన ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాలను తయారు చేస్తున్నాయి. ఇప్పటికే 11 వార్డులకు సంబంధించిన జాబితాను పుర అధికారులకు ఇందిరమ్మ కమిటీలు సమర్పించాయి. ఈ జాబితాను ఆధారంగా చేసుకుని, అధికారుల కమిటీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ ఇదీ నామమాత్రమే. ఇందిరమ్మ కమిటీలు తయారు చేసిన జాబితాలనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో ఆమోద ముద్ర వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గద్వాల నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు కాగా, ఇందులో గద్వాల పురపాలక సంఘానికి 524 మంజూరు చేశారు. ఈ ఇళ్లను పట్టణంలోని 37 వార్డుల్లో లబ్ధిదారులకు ఒక్కో వార్డుకు 11 నుంచి 16 వరకు కేటాయించారు. ఇదీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పథకం అయినా పట్టణ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే వాటిని ఇటు మళ్లించనున్నారు. అందులో కేంద్రం వాటాగా రూ.1.62 లక్షలు, రాష్ట్ర వాటాగా రూ.3.38 లక్షలు ఉండనున్నాయి.

## సంక్షేమ పథకాల అంబాసిడర్లు కార్యకర్తలే

నారాయణపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని పీసీసీ పరిశీలకులు వేణుగౌడ్, సంధ్యారాణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కె.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన పేటలోని పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం అన్ని మండలాల్లో త్వరగా పూర్తిచేయాలన్నారు. మే 20లోగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో కొత్త కమిటీలు వేయాలని ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలవారిగా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నామినేటెడ్ పద్ధతి ఉండదని, పార్టీ కోసం కష్టపడిన వారికి నేరుగా పదవులు వస్తాయన్నారు.పార్టీ పదవులు దక్కనివారికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లుగా పోటీచేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని కిందస్థాయి నుంచి బలోపేతం చేయడం శుభపరిణామమన్నారు. పూర్తిస్థాయి ప్రక్షాళన చేయొద్దని పార్టీ పరిశీలకులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న మండల, పట్టణ అధ్యక్షులు కష్టపడి పనిచేశారని, వారి పోరాటాల ద్వారానే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వార్ల విజయ్‌కుమార్, పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కొత్తకోట సిద్ధార్థరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్నరెడ్డి, నాయకులు ఎండీ సలీం, నరహరి,వీరన్న, సూర్యమోహన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై రైతులు అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 29 : (జడ్చర్ల /నవాబుపేట్ ) తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి-2025చట్టంపై అవగాహన సదస్సు మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అదనపు కలెక్టర్ మోహన్ రావులు హాజరైనారు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంల,శ్రీరామరక్షల పనిచేస్తుందని,ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని,గత ప్రభుత్వ పరిపాలనలో అప్పటి ఎమ్మెల్యేలు నిరుపేదల భూములను కబ్జాలు చేసి వేలకోట్లు సంపాదించారని,పేద ప్రజల భూములకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వకుండా ఎన్నో రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేశారని,ఈ చట్టం రైతుల చుట్టమని భూమి వాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ప్రతి రైతుకు ఆధార్ కార్డుల భూదార్ కార్డు ని ప్రభుత్వం ఇస్తుందని,ఎవరైనా భూమి రికార్డులను మోసపూరితంగా, ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్,దేవాదాయ,భూములను పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా ఈ చట్టానికి అధికారాలు ఉన్నాయని,భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్,ఆర్డీవో, అదనపు కలెక్టర్,కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని,భూ సమస్యపై దరఖాస్తు చేసుకున్నా రైతులకు 30రోజుల్లో పరిష్కారం దొరుకుతుందని,ప్రతి గ్రామానికి పరిపాలన అధికారులను నియమించి సమస్యలకు గ్రామంలోని పరిష్కారం దొరుకుతుందని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ రైతులకు ప్రజలకు సేవలు అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందని,ధరణి వల్ల రైతుల ఎదుర్కొంటున్న సమస్యలకు భూభారతి పరిష్కారం చూపుతోందని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, త్వరలోనే కొల్లూరు మండలంగాను జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా మారుస్తామని, జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఏదైనా మండలంలో ప్రతి సోమవారం ప్రజావాణిలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కారమయ్యేటట్టు కృషి చేస్తానని ఆయన అన్నారు. ? జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ,భూ భారతితో ఇకపై రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు ఉండవని,భూ సమస్యలు ఏమి ఉన్నా తహసీల్దార్ కార్యాలయంలో విన్నవించుకోవాలని, అక్కడ పరిష్కారం కాకుంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కు,కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు.ధరణిలో ఉన్న లోపాలను సవరించి సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని,ఈ చట్టం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హర లింగం ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ భద్రూనాయక్,మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,జహీర్,రమేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మైసమ్మ కమిటీ డైరెక్టర్లు, కోట్లరాజేష్, మహేక్, ఖాజామైనుద్దీన్, నవాజ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ప్రేమ్ చంద్, నీల్యానాయక్, కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ, రాజశేఖర్,చిర్ప సత్యం,కొల్లి నరసింహులు, దేవని ఆనంద్, ఎరుకల రాము,ఎల్హెచ్పీహెచ్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, నరేష్, మంగేష్, మచ్చేందర్, తిరుపతయ్య, నరసింహులు, శంకర్ నాయక్, ఏపీవో జ్యోతి,ఏపీఎం జీవరత్నం,రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,మహిళా సమైక్య సభ్యులు,వైద్య సిబ్బంది,రైతులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మహిళల నిరసన

జమ్మికుంట: ఇందిరమ్మ ఇళ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కేందుకు యత్నించిన ఇద్దరు మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో చోటుచేసుకుంది. ఇల్లందకుంట మండలం సిరిసేడులో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులుగా తమను ఎంపిక చేయడం లేదని ఆరోపిస్తూ.. గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు నీటి ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న ఇల్లందకుంట పోలీసులు వాటర్ ట్యాంక్ ఎక్కేందుకు యత్నించిన మహిళలను అడ్డుకొని కిందకు దించారు.





## నూతన సహకార సంఘ భవనం ప్రారంభం

సైదాపూర్: సైదాపూర్ మండలకేంద్రంలోని వెనుకేపల్లి, సైదాపూర్ విశాల సహకార పరపతి సంఘ నూతన భవనం, కల్యాణ మండపాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజరాబాద్ ఆర్డీవో భూ భారతి చట్టంపై మండల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్, లోకల్ బాడీ జాయింట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సంఘ ఉపాధ్యక్షుడు కిషన్ రావు, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రవేశాలకు నూతన ఒరబడి

### ఈ నెల చివరి వారం నుంచే ప్రచారం

తుంగతుర్తి గ్రామీణం: ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రవేశాలను పెంచేందుకు నూతన ఒరబడితో అధికారులు ముందుకుసాగుతున్నారు. దీనికి అనుగుణంగా మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఏప్రిల్ చివరి వారం నుంచే ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నూతన ఆలోచనలతో వినూత్న ప్రకటనలతో విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల, మన ఊరు-మన బడి కార్యక్రమాలతో పాఠశాలల్లో కల్పించిన మౌలిక సదుపాయాలను స్థానికులకు వివరిస్తున్నారు. డిజిటల్ తరగతుల బోధన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులచే బోధననూ వివరిస్తున్నారు.

**కలెక్టర్ ప్రత్యేక చొరవ**

జిల్లా పాలనాధికారి తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేక చొరవతో విద్యార్థుల సామర్థ్యాలపై ప్రతి నియోజకవర్గ విద్యాశాఖ అధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు అందరూ కృషి చేయాలని, ఈ విద్యాసంవత్సరం సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**ప్రతి ఒక్కరికి మూడు ప్రవేశాల లక్ష్యం**

కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వతహాగానే నూతనంగా ముగ్గురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే కొందరు ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే వారిని గుర్తించి నిత్యం వారితో మాట్లాడుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, అంగన్‌వాడీలో ఐదేళ్లు నిండిన వారిని గుర్తించి వారికి ప్రవేశాలు ఇస్తున్నారు. వాస్తవానికి జూన్ ఒకటి నుంచి బడిబాట నిర్వహిస్తారు. అధికారిక ఆదేశాలు రాలేదని, ఉపాధ్యాయులే స్వచ్ఛందంగా ప్రభుత్వ పాఠశాలల గురించి ప్రచారం చేపడ్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు బయలుదేరిన హుస్నాబాద్ నియోజకవర్గ మాల మహానాడు నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారి అధ్యక్షతన సదస్సు నిర్వహణ జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ గారు వారి సతీమణి హాజరయ్యారు. దయాకర్ మాట్లాడుతూ ఈ దేశం కోసం రక్షణ కవచముల నిలుస్తున్న భారత రాజ్యాంగాన్ని ఈ మధ్యన కొంతమంది మనువాదులు రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ చేసే కుట్రలో భాగంగా ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు అందుకు కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ రక్షణ కోసం సైనికుల్లాగా ఒక్కటై పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలు సైతం ఈ యొక్క మహా యజ్ఞంలో పాల్గొని హక్కులను సాధించుకునే క్రమంలో అందరు ఒక్కటిగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు. ఎమ్మార్పీఎస్. లంబడి హక్కుల పోరాట సమితి. బీసీ సామాజిక వర్గం. సిపిఐ. సిపిఎం. మజ్లిస్. వివిధ కుల సంఘ నాయకులు అందరూ పాల్గొని నూతనంగా ఎన్నికైన తెలంగాణ హక్కుల ఉద్యమ కెరటం డాక్టర్ అద్దంకి దయాకర్ గారిని ఆత్మీయంగా సన్మానించుకోవడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు హుస్నాబాద్ నియోజకవర్గ%శీ% సిద్దిపేట జిల్లా బాధ్యులు ఆరే కిషోర్. జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్. ఎల్కతుర్తి మండల అధ్యక్షులు పప్పుల గంగాధర్. సైదాపూర్ మండల నాయకులు వెరంగి సాయి పరమేష్ పాల్గొన్నారు.